సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
బుధవారం 10 ఏప్రిల్ 2024
పేజీలు : 8

# వైభవంగా ఉగాది వేడుకలు





కోటపల్లి,మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. కోటిపల్లి మండలంలోని ఆయా గ్రామ లతో పాటు మండల కేంద్రంలోని ఆలయాల్లో పంచాంగ శ్రవణాలు, ఉగాది పచ్చడి స్వీకరణ, కవి సమ్మేళనాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన వేద పండితుల సమ్మేళనానికి గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాంగ శ్రవణం రాశి ఫలాలను వివరించారు.హనుమాన్ దేవాలయ నిర్మాణానికి విరాళాలు.. కోటపల్లి మండల కేంద్రంలో శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. గర్భగుడి నిర్మాణ పనులకు కోటపల్లి భవసాగర్ (రంగ్రేజీ) సమాజం వారు రూ. 3,50000/- 3,50,000 విరాళం ఇచ్చారు. అలాగే కోటపల్లి గ్రామానికి చెందిన నర్సాపురం సురేష్ బాబు ఒక లక్ష 11 వేల రూపాయలు, చీకటిమల్ల వీరయ్య 50 వేల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది. కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగల ద్రోహి

- మాదిగలను వ్యతిరేకించిన కేసీఆర్ కాలగర్భంలో కలిసిండు
- రేవంత్ రెడ్డి ఖబడ్దార్ ఇప్పుడు నీ వంతు వచ్చింది బుద్ధి మార్చుకో
- తెలంగాణలో 70 లక్షలకు పైగా జనాభా ఉన్న మాదిగలకు ఒక్క పార్లమెంట్ స్థానం కూడ యివ్వాని కాంగ్రెస్ పార్టీనీ ఓడిస్తాం శంకర్‌రావు మాదిగ
- పార్లమెంటు సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం



మొయినాబాద్ మేజర్ న్యూస్ :వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎస్సీలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ శంకర్రావు మాదిగ అన్నారు తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు సీట్లలో ఒకటి కూడా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు కేటాయించలేదని నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఎమ్మార్పీఎస్ మొయినాబాద్ మండల కన్వీనర్ కొండిగారి మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం ఎస్ పి రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ క్యాసారం శంకర్ రావు మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే, రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేసిందని మండ పడ్డారు. తెలంగాణ రాష్టంలోని దళిత సామాజిక వర్గంలో 20% ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి, ఊరు కొక్కరు లేని బైండ్ల కులానికి ఒక సీటు ఇచ్చిన రేవంత్ రెడ్డి దళితుల్లో 75% గల మాదిగ సామాజిక వర్గానికి ఒక్క సీటు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ లో మల్లు కుటుంబానికి, గడ్డం వివేక్ కుటుంబానికి ఉన్న విలువ మాదిగ జాతికి లేదని, అందుకు కేటాయించిన స్థానాలే సాక్ష్యమని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి స్థానికేతరుడై ఉన్నా, స్వయంగా డిప్యూటీ సీఎం సోదరుడైనా, తాను కేబినెట్ హోదాతో ఢిల్లీలో తెలంగాణ ప్రత్యేక ప్రతినిధిగా పదవి అనుభవిస్తున్న మల్లు రవి కే మళ్లీ పార్లమెంట్ టికెట్ కేటాయించడం, పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో రెండు నియోజకవర్గాల నుండి ఒకే కుటుంబం నుంచి గడ్డం వివేక్, గడ్డం వినోద్ లు చెన్నూరు, బెల్లంపల్లి నుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నా ,మల్లి ఆ పార్లమెంట్ స్థానాన్ని వారి కుటుంబానికే ఇప్పించుకోవడం, వరంగల్ లో మాది గలను రాజకీయంగా ఎదగకుండా చేసిన నిక్కాఎష్టులకు ఇవ్వడం , ఊరికి ఒక్కరు లేని బైండ్ల కులానికి చెందిన శ్రీహరి పార్లమెంటు టికెట్ ఇవ్వడం చూస్తుంటే అది అర్థం అవుతుందని గుర్తుచేశారు. తెలంగాణ లో నాలుగు శాతం జనాభా కలిగిన తమ రెడ్డి కులానికి ఆరు సీట్లను కేటా యిం చుకున్న రేవంత్ రెడ్డి, 12 శాతం జనాభా గల మాదిగలకు స్థానమే లేకుండా చేయడం, 50% జనాభా కలిగిన బీసీలకు 2 స్థానాలే కేటాయించి ద్రోహం చేశాడని, కాంగ్రెస్ ముమ్మాటికీ ప్రజా ప్రభుత్వం కాదు, రెడ్ల, మాలల ప్రభుత్వమేనని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టీలన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని ఇదే ధోరణిని అవలంబిస్తే కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ తమ నిర్ణయాన్ని ఉపసం హరించుకొని రెండు పార్లమెంట్ స్థానాలను మాదిగలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎం పి స్థానాల్లో మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి గారి వైఖరికి నిరసనగా పది రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాత్యల శివ శంకర్ మాదిగ రంగారెడ్డి జిల్లా ఎం ఎస్ ఎఫ్ అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ రాజు, బండ్ల గూడెం శ్రీనివాస్ మాదిగ,ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, కాడిగల్ల హరీష్ మాదిగ చేవెళ్ల మల్లికార్జున్, పాల్గొన్నారు.

# చేపలు జాగ్రత్త...

- నష్ట నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి
- మత్స్యకారులకు జిల్లా మత్స్య శాఖ అధికారిణి పూర్ణిమా సింగ్ సూచనలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09): వేసవిలో ఎండలు ఎక్కువ ఉండటం మూలంగా చెరువుల్లో నీటి శాతం తగుముఖం పట్టడం సహజం. ఇక అధిక ఉష్ణోగ్రతల మూలంగా నీరు కూడా వేడెక్కే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో చెరువుల్లోని చేపలకు ప్రాణ వాయువు అవసరమైన మేరకు లభించక చేపలు వొత్తిడికి గురౌతుంటాయి. అలాగే, రోగాలు సోకే అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో పెద్ద మొత్తంలో చనిపోతూ ఉంటాయి కూడానూ. ఫలితంగా మత్స్య కారులు ఆర్థికంగా నష్టపోతారు. మిగతా 2లో

# మేము లీడర్లం కాదు కార్యకర్తలుగా పని చేస్తాం

**భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ నాయకులు అందేల శ్రీరాములు యాదవ్**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 09): మేము లీడర్లు కాదు కార్యకర్తలను అని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్ అన్నారు. ఎంపీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి తమ మద్దతు అందజేస్తామని బిఎంఎస్ టెలికాం నాయకులు ప్రతినిధుల సందర్భంగా అందేలా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...., గతంలో వాజ్ పాయ్ నుండి నరేంద్ర మోడీ వరకు మేమంతా భారతీయ జనతా పార్టీతోనే ఉన్నామని గుర్తు చేశారు. టెలికాం శాఖ ఉద్యోగులు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బడం గ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వ ర్యంలో మంగళవారం నాడు సమా వేశం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన అందెల శ్రీరాములు యాదవ్ మాట్లా డుతూ.... రిటైర్డ్ ఉద్యోగుల ఇబ్బం దులు తీర్చేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. వారికి రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అన్ని కేంద్ర మంత్రి జి కిషన్ అందేల శ్రీరాములు యాదవ్ వారికి హామీ ఇచ్చారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగానే బిఎస్ఎన్ఎల్ పూర్తిగా దెబ్బతిని ఉద్యోగ ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. టు జి కుంభకోణంతో ప్రవేట్ కంపెనీలకు కాంగ్రెస్ లబ్ధి చేసిందని అందేలా శ్రీరాములు అన్నారు. ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటులో కొండా విశ్వేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే కృషి చేయాలని కోరారు. యూనిటీ వరకు బి ఆర్ఎస్ స్కాంలు కాంగ్రెస్లో చేరిన రంజిత్ రెడ్డిని ఓడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ భారతీయ జనతా పార్టీ నాయకులు బిఎంఎస్ నాయకులు, అభిమానులు యువకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం
10 ఏప్రిల్ 2024

# చేపలు జాగ్రత్త...

*మొదటిపేజీ తరువాయి...*

ఇటువంటి పరిస్థితుల నుంచి బయట పడటానికి మత్స్యకారులు చెరువుల్లో చేపల సంరక్షణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు సంభందించి జిల్లా మత్స్య శాఖ అధికారిని పూర్ణిమా సింగ్ కొన్ని సూచనలు, జాగ్రత్తలు సూచిస్తున్నారు. వాటిని ఆచరించటం ద్వారా మత్స్య కారులు ఆర్థిక నస్టాల నుంచి బయట పడవచ్చని ఆమె కోరుతున్నారు.

**వాటి వివరాలు ఇలా:**

**చెరువుల్లోని నీటి లభ్యతను గమనిస్తూ ఉండాలి:**

చెరువులోని నీటి నాణ్యతను, లోతును, విస్తీర్ణం చేపల కదలికలను ప్రతి రోజు గమనిస్తూ ఉండాలి. చెరువులోని కొన్ని చేపలను మచ్చుకు పట్టి వాటి పెరుగుదల, రంగు, తోక, రెక్కల స్వభావము, మొప్పల రంగు, పై జిగురును, మొదలగు లక్షణాలను నిశితంగా పరిశీలించాలి. తేడాలు గమనించిన ఎడల, సంబంధిత మత్స్య శాఖా అధికారి సలహాలు, సూచనలు తీసుకొని నివారణ, నియంత్రణ చర్యలు సత్వరమే చేపట్టిన ఎడల ఆర్థిక నష్టాన్ని కొంత మేర తగ్గించుకోవచ్చు.

**పెద్ద చేపలను తీసివేయాలి:**

ఉదయాన్నే చేపలు చెరువు పై భాగాన నోరు తెరచుకొని తిరుగుతూ ఉంటే ప్రాణవాయువు కొరత ఉందని గమనించాలి. అలాంటి సందర్భాలలో, చెరువులో నీరు పెట్టటం, ఆది సాధ్యం కాని పక్షంలో పెద్దగా పెరిగిన చేపలను పట్టి అమ్మి చేసుకోవాలి. దీని వలన చేపల సాంద్రత తగ్గడం వలన ప్రాణవాయువు కొరతను అధిగమించవచ్చు. అయితే, మత్స్యకారులు చేపలు మార్కెట్ సైజుకు రాలేదని, మార్కెట్లో రేట్లు తక్కువ ఉన్నాయని, ఐస్ దొరకకపోవటం, మొ కారణాల వలన నిర్లక్ష్యం చేయటం తగదు.

**నీటి నాణ్యత తగ్గినప్పుడు చెరువుల్లో సున్నం చల్లాలి:**

చెరువులోని నీటి నాణ్యత తగ్గిపోయినప్పుడు సున్నాన్ని ఒక హెక్టారుకు 100 నుండి 250 కేజీల వరకు చెరువులో చల్లిన ఎడల, నీటి నాణ్యత పెరగడమే కాకుండా, ప్రాణవాయువు శాతం పెరుగ టానికి అవకాశం ఉంది.

**కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తగ్గిస్తూ ఉండాలి:**

ఇక చెరువులోని కలుపు మొక్కలని ఎప్పటి కప్పుడు తగ్గిస్తూ ఉండాలి. లేని ఎడల రాత్రి సమయాలలో అవి కేవలం కార్బన్ డయాక్సైడ్ విడుదల చేయడం వలన చేపలు తీవ్ర ప్రాణవాయువు కొరత వలన ఎక్కువ మొత్తంలో చనిపోతు ఉంటాయి.

**వ్యాధులతో చనిపోయిన చేపలను తొలగించాలి**

వ్యాధుల మూలంగా చెరువుల్లో చేపను చనిపోయినప్పుడు వాటిని వెంటనే తొలగించాలి. గోతి తీచి పాతి పెట్టడమో లేదా కాల్చి వేయటమో చేయాలి. అలాగే, ఒక హెక్టార్ కు వంద నుంచి 250 కిలోల వరకు చెరువుల్లో సున్నం చల్లాలి.

**నీటిని రీ సైక్లింగ్ చేసుకోవాలి:**

చెరువుల్లో ప్రాణ వాయువు తగ్గినప్పుడు , పెంచుకోవటానికి చెరువుల్లో నీటిని మోటార్ల ద్వారా రీ – సైక్లింగ్ చేసుకోవాలి: పై సందర్భాల్లో చేపలను పట్టుకోవటమే ఉత్తమమని కూడా జిల్లా మత్స్య శాఖ అధికారిని పూర్ణిమా సింగ్ వివరించారు.

# అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్09):

అనుమానాస్పదంగా ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.ఒడిశా రాష్ట్రానికి చెందిన సరస్వతి హెంబ్రామ్ ఆమె భర్త దిలీప్ హెంబ్రామ్(40) తమ స్వస్థలం నుండి బతుకుదెరువు కోసం మామిడిపల్లిలోని ఇరా విల్లాస్ ప్రాజెక్ట్స్ కి వచ్చారు.ఈనెల 07న ఆదివారం వారి పనికి సెలవు కావడంతో. ఆమె భర్త మద్యం సేవించాడు. అదే రోజు రాత్రి 10గంటల సమయంలో ఆమె భర్త బయటకు వెళ్తుండగా కింద పడిపోయాడు.తర్వాత అతను బాగానే ఉన్నాడు. మరుసటి రోజు 8న అతను స్పృహ కోల్పోయాడు.కాబట్టి అతని భార్య సరస్వతి అతన్ని ఓజిహెచ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు.సుమారు 16 గంటలుగా చికిత్స పొందిన తర్వాత ఇంటికి తిరిగివచ్చారు. తర్వాత 05గంటల సమయంలో తన భర్త చనిపోయాడని గుర్తించింది. తన భర్త మృతి పై అనుమానం వ్యక్తం చేస్తూ సరస్వతి హెంబ్రామ్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# శ్రీరామ కాలనీలో దారుణం

★ ఓ వ్యక్తిని బండరాయితో కొట్టి హత్య ★నిందితుడిని అరెస్ట్ చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్09):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీలో దారుణం చోటుచేసుకుంది.ఓ వ్యక్తిని బండరాయితో కొట్టి దారుణంగా హత్య చేశాడు ఓ దుండగుడు.ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ పోచమ్మ ఆలయ ఆవరణలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన నవనీత్ అనే వ్యక్తి 4 నెలలుగా ఆలయ పరిసర ప్రాంతంలో చెత్తాచెదారాన్ని శుభ్రపరుస్తూ అక్కడే ఉంటున్నాడు.సోమవారం రాత్రి 11 గంటల సమయంలో మహారాష్ట్రకు చెందిన కాంసింగ్(40) అనే వ్యక్తి పోచమ్మ ఆలయం సమీపంలో నిద్ర కోసం అక్కడికి వచ్చాడు.ఆ సమయంలో గుడి ఆవరణలో నిద్రిస్తున్న నవనీత్ తో కాంసింగ్ గొడవపడ్డారు. అయితే కాంసింగ్ చంపేస్తానని నవనీత్ ను బెదిరించి అక్కడినుండి వెళ్లిపోయాడు.మరి కొద్ది సేపటి తర్వాత కాంసింగ్ మళ్లీ రావడంతో భయానికి గురైన నవనీత్ కర్రలతో అతన్ని కొట్టాడు.అక్కడి నుండి ఎంతకీ వెళ్లకపోవడంతో ఓ బండరాయితో తలమీద కొట్టాడు.దాంతో కాంసింగ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయంపై మృతి చెందిన వ్యక్తి బంధువులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఎస్సై భాస్కర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పంచాంగ శ్రవణంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా నిజాంపేట్ శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు పంచాంగ శ్రవణం పఠనం చేసి ఈ ఏడాదిని గురించి, అదే విధంగా రాశి ఫలాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలు పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పచ్చడి లాగే ప్రజల జీవితాలు షడచుల సంగమంగా మారాలని, ఉగాది వెలుగులు మీ జీవితంలో నూతన కాంతిని తీసుకువస్తాయని ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ వేడుకలో అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ వైస్ ఛైర్మన్ రాజ్మోహన్ రెడ్డి, నిజాంపేట్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నరసింహ రెడ్డి, రుక్మా రెడ్డి, కోలన్ జనార్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భద్రారెడ్డి, జీతా చారీ, సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ వడ్ల నాగేష్ చారీ, సీతారాం రెడ్డి, తులసి రెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, బొర్రా అశోక్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేశ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు కుమార్ యాదవ్, బక్క మల్లేష్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ, నాగరాజ్ యాదవ్, తలారి సాయి ముదిరాజ్, లక్ష్మారెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాము, అజయ్ వర్మ, యువ నాయకులు, గ్రామస్థులు, భక్తులు, పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది : శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ఉగాది పండుగను ప్రజలు సంతోషంగా జరువుకోవాలని, నూతన సంవత్సరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో మెరుగైన అభివృద్ధి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని శ్రీశైలం గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం ఉగాది పర్వదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారికీ ఉగాది తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికి శుభం కలగాలని మాజీ ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నా రెడ్డి, మాజీ కౌన్సిలర్ రంగారావు, ఐఎన్టియుసి నాయకులు గుంజ శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఐలయ్య గౌడ్, దుర్గా రావ్, శివ, సాయిబాబా, సత్యనారాయణ, చాంద్ పాషా, మోతె శ్రీనివాస్ యాదవ్, ఏర్వ వెంకటరమణ, వల్లపు వేణు, రమేష్, విజయ్ గుప్తా, ఓరుగంటి అఖిల్ సాయి, వీరేందర్ గుప్తా, సిద్దయ్య, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : షడచుల సమ్మేళనమే ఈ ఉగాది అని, జీవితంలో వచ్చే కష్టసుఖాలను అందరూ అనుభవించాలని, సుఖాలకు పొంగకు, దు:ఖానికి కుంగకు, సుఖదు:ఖాలని సమభావంతో స్వీకరించు అనే ప్రగతిశీల సందేశాన్నిస్తుందీ ఉగాది పచ్చడి అని కె.యం.ప్రతాప్ పేర్కొన్నారు. మంగళవారం 132 జీడిమెట్ల డివిజన్ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకు రాళ్లు నీరుడు లావణ్య ముదిరాజ్, గౌరీ తదితరులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన్ను శాలువాతో సత్కరించి నూతన ఉగాది క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గృహజ్యోతి దరఖాస్తుల డాటా ఎంట్రీలో తప్పులను సరి చేయాలి

**● లేనిపక్షంలో లబ్దిపొందని అర్హులతో ఆందోళన చేపడతా ● మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి. సిరాజ్**



ఘట్కేసర్ మేజర్ న్యూస్(ఏప్రిల్, 09):గృహ జ్యోతి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత విద్యుత్తు కై చేసుకున్న దరఖాస్తులను ఆన్ లైన్ డేటా ఎంట్రీ లో తప్పుగా నమోదు కారణంగా నిజమైన అర్హులు లబ్ది పొందలేకపోయారని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎండి. సిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్తు కొరకు ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పథకం ప్రారంభమై రెండు నెలలు కావస్తున్న అర్హులకు జీరో బిల్లు రాలేదన్నారు. సదరు దరఖాస్తులను ఆన్ లైన్ డేటా ఎంట్రీ లో ఏరియా కోడ్ మీటర్ నెంబర్ మధ్య స్పేస్ ఇవ్వని కారణంగా నిజమైన అర్హులకు లబ్ధి చేకూరాకుండా ఇతరులు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. దీనిపై ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయంలో అధికారులను అడగగా తమకేమీ సంబంధం లేదని విద్యుత్ అధికారులను అడగాలని సూచించారని, విద్యుత్ అధికారులను కలిసి అడగగా మాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి డేటా ఎంట్రీలో జరిగిన తప్పిదాన్ని సరిచేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని, లేనిపక్షంలో అర్హులతో ఆందోళన చేపడతానని హెచ్చరించారు.

# ప్రతం సమస్త ఆధ్వర్యంలో విద్యపై అవగాహన సదస్సు



పరిగి రూరల్ న్యూస్ (ఏప్రిల్ 09): ప్రథం సంస్థ స్టేట్ హెడ్ రాంబాబు ఆధ్వర్యం లో విద్య పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు తమ విద్యాభివృద్ధి చెందడం కోసం వేసవి శిబిరాలలో భాగంగా తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అన్ని సామర్థ్యాలు అభివృద్ధి చెందడం కోసం తల్లిదండ్రులు తమ వంతు బాధ్యతను నెరవేర్చాలని స్టేట్ హెడ్ రాంబాబు అన్నారు. అదేవిధంగా పిల్లలకు చదివే మార్గాన్ని వారి విద్యాభివృద్ధికి ముందు మనమే బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యాభివృద్ధి బాగుంటేనే సమాజ అభివృద్ధికి తోడ్పడడానికి కారణం అవుతారు. దీనికోసం తమ వంతుగా పరిగి మండలంలోని 25 గ్రామాలకు కథల పుస్తకాల కిట్లను ఇవ్వడం జరుగుతుందని కనుక ప్రతి విద్యార్థి ఒకటి నుండి 5వ తరగతి గల విద్యార్థులు పుస్తక సామర్థ్యాలను అలవర్చడం కోసం దశల వారి కథలను చదవాలని కోరడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రథంసంస్థ స్టేట్ హెడ్ రాంబాబు, ప్రోగ్రాం హెడ్ సుధాకర్ మండల విద్యాధికారి హరిచంద్ర ప్రధానోపాధ్యాయుడు వీరేశం, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకటయ్య, మండల కోఆర్డినేటర్లు వినోద్ మరియు మురళీకృష్ణ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోచారం సంస్కృతి టౌన్ షిప్‌లో చలివేంద్రం

## ప్రారంభించిన బెజ్జంకి హరిప్రసాద్ రావు



చలివేంద్రం ప్రారంభించిన అనంతరం మజ్జిక ప్యాకేటు పంపిణీ చేస్తున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 09) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న సందర్భంగా ప్రజల దాహార్త తీర్చడానికి సంస్కృతి టౌన్ షిప్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని అసోసియేషన్ అధ్యక్షుడు, కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు మంగళవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు మండిపోతున్నందున్న వృద్దులు, పిల్లలు ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సంఘాలు ప్రజల దాహార్తిని తీర్చడానికి ఎక్కడికక్కడా చలివేంద్రాలు ఏర్పాటు అవసరం ఎంతైన ఉందని అన్నారు. కాలనీ వాసులకు ఈ మేరకు మజ్జిక ప్యాకేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, టౌన్ షిప్ వాసులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇస్తున్న శ్రీ వేంకటేశ్వరస్వామి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 9): పేదల తిరుపతిగా పేరొందిన కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయంలో 44వ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పురోహితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా భజనలు, కోలాటాలు, మంగళవాయిధ్యాల నడుమ స్వామివారి వాహన సేవ కొనసాగింది. సోమవారం రాత్రి 12 గంటలకు వాల్మికి మంటపంలో లంక దహనం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు కొడంగల్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్రోధినామ ఉగాది పండగ సందర్భంగా మంగళవారం ఆలయంలో పురోహితులు భక్తులకు పంచాంగాన్ని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పాల్గొన్నారు.

# తమపై దాడిచేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**● శ్రీరాంనగర్ తాండా వాసులు**



నిరసన తెలుపుతున్న తాండా వాసులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): తమపై కత్తితో, కర్రలతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీరాం నగర్ తాండా వాసులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయం ముందు పలువురు తాండా వాసులు తమకు న్యాయం చేయాలని దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండాకు చెందిన వర్త్య బద్ర మాట్లాడతూ... ఈ నెల 6న రాత్రి 11.00 గం.లకు తమ అన్న కుమారులైన బాబు, అనిల్‌లు కలిసి ఇంటిపై ఉండగా అదే తాండాకు చెందిన ఆంగోతు వీరేందర్, రాజేందర్, ఆంగోతు డాక్య, బుజ్జిబాయిలు కలిసి తమపై తీవ్రంగా దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వీరు కత్తితో, కర్రలతో తమపై విచక్షణరహితంగా దాడి చేయడంతో తము గాయాలపాలైనతెలిపారు. అనవసరంగా పాత కక్షలతో తమపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాగాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన షాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



షాప్‌ను ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 09): పరిధిలోని మంగళవారం బాగాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన షాప్ ను ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఘనంగా శాలవతో సత్కరించారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని గ్రామస్తులతో ప్రజాప్రతినిధులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబ పార్టీ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బస్వరాజ్ మధుసూదన్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వసీద్ ఖాన్ ,రఘురామ్ రెడ్డి, జెక్కెపల్లి మహిపాల్ యాదవ్, మాజీ ఉప్ప సర్పంచ్ నర్సిములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బస్వరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భాజపా నూతన కార్యాలయం ప్రారంభం

**● దౌల్తాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి**



బీజేపి కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 09): దౌల్తాబాద్ మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సతీష్ ముదిరాజ్ మాజీ ఎంపీపీ ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ కొడంగల్ అసెంబ్లీ కన్వీనర్ కూంద్రు నరసింహులు కొడంగల్ అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, మండల జనరల్ సెక్రెటరీ అశోక్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, బుగ్గప్ప, గోపాల్, కృష్ణారెడ్డి, రాజశేఖర్, శ్రీశైలం,, అంజన్ కుమార్, వెంకటప్ప, రాములు మరియు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట దేవాలయంలో ఉగాది పూజలు

**● శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అందరికీ శుభం జరగాలి ● ఆలయ చైర్మన్ నాగ లింగం శర్మ**



కీసర,మేజర్ న్యూస్(ఏప్రిల్,09): శ్రీ క్రోధి నామ సంవత్సరం లో అందరికీ శుభం జరగాలని కీసర గుట్ట ఆలయ చైర్మన్ నాగ లింగం శర్మ అన్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదానాన్ని పురస్కరించుకొని కీసరగుట్ట శ్రీ రామలింగే శ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బగంగా చైర్మన్ మాట్లాడుతూ... భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ముఖ్యంగా ఈ సంవత్సరం వర్షాలు పడి చెరువులు జలకల సంతరించుకోవాలని తద్వారా అన్నదాతల మొఖాల్లో ఆనందాలు నింపాలని కోరారు.శ్రీ స్వామి వారికి మహాన్యాసక, రుద్రాభిషేకాలు, అమ్మ వార్లకు కుంకుమార్చనలు విశేష పూజలు జరిగాయి. సా యంత్రం మంగళ వాయిద్యాలు, భక్తుల శివ నామస్మరణ ల మధ్య శ్రీస్వామి వారి పల్లకీ సేవ వైభవంగా జరిగింది. ఆలయ ముఖ్య అర్చకులు పంచాంగ శ్రవణం నిర్వహించి, రాశి ఫలాలను భక్తులకు చదివి వినిపించారు. ఆలయ చైర్మన్ తటాకం నాగ లింగం శర్మ,ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ సభ్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండలంలో ఘనంగా ఉగాది పర్వదిన వేడుకలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): తెలుగు నూతన సంవత్సరాదైన ఉగాది పర్వదిన వేడుకలను మంగళవారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలు, తాండాలలో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉగాదిని పురస్కరించుకొని విద్య, ఉద్యోగ, వ్యాపార నిమిత్తం దూర ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న స్థానికులు స్వగ్రామాలకు చేరుకోవడంతో గ్రామాలు, తాండాలలో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా తమఇంటి ముంగిల్లను పచ్చటి తోరణలతో అలంకరించి కుటుంబీకులు, బంధువులతో కలిసి స్థానికంగా ఉన్న ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటిల్లి పాది ఆనందోత్సాహాల మధ్య షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి, పిండివంటలను రగించి సంబురాలు జరుపుకున్నారు. అదే విధంగా సాయంత్రం పంచంగశ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డిల ఆధ్వర్యంలో అర్చకులు మునుకుంట్ల శ్రీనివాసశర్మచే పంచాంగశ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పల్లె శ్రీను, కారింగ వెంకటేష్, గుమ్మడవెల్లి జంగయ్య, జెనిగెల దుర్గాప్రసాద్‌యాదవ్, మద్దికుంట్ల శేఖర్, సురిగి శివ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ఆర్కపల్లి గ్రామంలోని కాశివిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు సాయిబాబ శర్మ, వెంకటరమణ శర్మలచే పంచాంగశ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, నాయకులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శేఖర్‌గౌడ్, ఏర్పుల బిక్కయ్య, దండు శ్రీనివాస్‌గౌడ్, కల్లు తిరుపతిరెడ్డి, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, యాచారం రాములుగౌడ్, తోలు తిరుపతయ్య,మేరావత్ రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరులో ఘనంగా ఉగాది వేడుకలు

### ఆలయాల్లో పంచాంగ పఠనం నిర్వహించిన పురోహితులు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 09): శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరాది పండుగ వేడుకలను కందుకూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం ఉగాది పురస్కరించకుని పలు గ్రామాలలో ప్రజలు షడ్రుచులతో కూడిన ప్రసాదం, పూర్ణాలు దేవునికి నైవేద్యంగా సమర్పించారు. దేవాలయాలలో పూరోహితులు నిర్వహించిన పంచాంగ పఠనంలో పాల్గొని తమ రాశిఫలాలు తెలుసున్నారు.

## ఆర్కపల్లిలో రామదండు ర్యాలీ సంకల్ప దీక్షలు ప్రారంభం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో మంగళవారం రామదండు ర్యాలీ నిర్వాహకులు దండు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్యల ఆధ్వర్యంలో సంకల్పదీక్షను ప్రారంభించారు. ఈ నెల 17న శ్రీరామనవమిని పురస్కరించుకొని ప్రతియేడు మాదిరిగానే ఈ యేటా రామదండు ర్యాలీని విజయవంతం చేయాలని కోరుతూ కాశీవిశ్వేశ్వరవీరాంజనేయస్వామి ఆలయకమిటి సభ్యులు, రామభక్తులు దీక్షలు చేపట్టి గ్రామంలోని ప్రధాన వీధులగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ దీక్షలు చేపట్టినవారిలో రామదండు ర్యాలీ నిర్వాహకులు దండు శ్రీనివాస్‌గౌడ్, ఆలయకమిటి సభ్యులు సిరుసవాడ శ్రీనివాస్‌ప్రజాపతి, దండు శేఖర్‌గౌడ్, ఆకుతోట జగన్‌మోహన్‌గుప్త, సురకరపు జంగయ్య, దండు తిరుపతయ్య గౌడ్, ఏర్పుల బిక్కయ్య, ఆకుతోట పెద్ద జంగయ్య, జరుపుల లక్యానాయక్, మురుపోజు లక్ష్మణాచారి, ఆదిమల్ల గిరి , సిరుసవాడ సాయి, దండు కార్తీక్‌గౌడ్, కడారి మానస, ఆకుతోట జస్వంత్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు కాస పర్వతాలుకురుమ, స్థానిక నాయకులు, రామభక్తులు పిప్పళ్ళ యాదయ్య, యాచారం కాటంగౌడ్,రామదాసు, యాచారపు రాములు, ఏర్పుల సైదులు, బుష్పాక కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీరశైవ లింగాయత్ సంఘం అభివృద్ధికి కృషి

## -చేవెళ్ల మండల అధ్యక్షులు కర్నె శివప్రసాద్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 9) : వీరశైవ లింగాయత్ సంఘం అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని శ్రీవీరశైవ లింగాయత్ చేవెళ్ల మండల అధ్యక్షులు కర్నె శివప్రసాద్ అన్నారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీవీరశైవ లింగాయత్ చేవెళ్ల మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కర్నె శివప్రసాద్(ఊరెళ్ల)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీరశైవలు అన్ని రంగాల్లో రాణించాలంటే వీరశైవ లింగాయతీలు ఐక్యంగా ఉండాలన్నారు. వీరశైవ లింగాయత్ కమిటీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని తెలిపారు. వీరశైవలను చైతన్యపరుస్తానని, భవిష్యత్తులో వీరశైవల సత్తా ఏమిటో చూపించాలన్నారు. వీరశైవ హక్కుల కోసం పోరాడానికి సంఘం నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

శ్రీవీరశైవ లింగాయత్ చేవెళ్ల మండలం నూతన కమిటీ ఎన్నిక....



అధ్యక్షులుగా కర్నె శివప్రసాద్(ఊరెళ్ల), ఉపాధ్యక్షులు జె.వీరేశం (కుమ్మెర), ప్రధాన కార్యదర్శి జంగం ప్రసాద్(ఊరెళ్ల), కోశాధికారి కె.వీరేశం(ఊరెళ్ల), కార్యదర్శి కె.విశ్వనాథం(కందవాడ), గౌరవ అధ్యక్షులు ప్రభులిగం(చేవెళ్ల), నాగేంద్రబాబు(ఊరెళ్ల), సలహాదారులు జె.శివనందం(చన్‌వెల్లి), కె.రమేష్(చన్‌వెల్లి), కార్యవర్గ సభ్యులు జె.సంఘమేశ్వర్(చన్‌వెల్లి), కె.రాజు(ముడిమ్యాల), రామలింగప్ప (ఊరెళ్ల), భద్రప్ప(గుండాల), తుమ్మలపల్లి వినయ్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం, మైనార్టీలకు పండ్ల పంపిణీ



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): రంజాన్ పండుగను పురస్కరించుకొని మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం ముస్లీం, మైనార్టీలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి సమకూర్చిన కర్జూరా, ఇతర పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మజీద్ వద్ద ఐక్యతా ఫౌండేషన్ సభ్యులతో కలిసి రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్ ముస్లీం, మైనార్టీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు నాగిల్ల మహేష్, సుధాకర్, శ్రీశైలం, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు....-చేవెళ్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మారెడ్డి

### -సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం




చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 9) : బాటసారుల దాహార్తిని తీర్చేవి చలివేంద్రాలని చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి తెలిపారు. మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలో శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వేసవిలో బాటసారుల, ప్రయాణికుల దాహం తీర్చేందుకు చల్లటినీరు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. చలివేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండేలా దాతలు ముందుకు వచ్చి ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని, ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా ఎండలో బయటికెళ్లొద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్సై ప్రదీప్‌కుమార్, శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు తదితరులు ఉన్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఉగాది పర్వదిన వేడుకలు

● పాత తెలుగు సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ నూతన శ్రీ క్రోధి సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేడుకలు ● ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామాల్లో పండుగ వాతావరణం ● గ్రామల్లోని దేవాలయాల్లో పంచాంగ శ్రావణం చదివి వినిపించిన బ్రహ్మణులు




ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పంచాంగ శ్రావణం నిర్వహిస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్09):జిల్లా వ్యాప్తంగా శ్రీ క్రోధి నామా సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు ఊరూర అంగరంగవైభవంగా జరిగాయి.జిల్లాలోని ప్రజలు ఉదయమే లేచి తోటలకు వెళ్లి మామిడి తోరణాలు తీసుకువచ్చి తమ ఇళ్ల గుమ్మాల్లో అలకరించారు. అనంతరం షడ్రుచులతో కలిపి పచ్చడిని తయారు చేసి పెద్దలు,పిల్లలు సేవించారు.సాయంత్రం గ్రామల్లోని దేవాలయాల్లో బ్రహ్మణులు ప్రజలకు పంచాంగ శ్రావణాన్ని చదివి వినిపించారు. తాండూరులో జరిగిన ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,పరిగిలో జరిగిన ఉగాది వేడుకల్లో ఎమ్మెల్యే టి.రాంమ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అదే విధంగా ఇతర ప్రజాప్రతినిధులు సైతం వారి వారి గ్రామాల్లో ఉగాది వేడుకల్లో పాల్గొన్నారు.

## పండుగ పూట విషాదం

● విద్యుత్ షాక్‌తో రైతు మృతి



విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రాములు గౌడ్ మృతదేహం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్ 09):విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మంగళవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గ్రామస్థులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మండల పరిధిలోని గాజిపూర్ గ్రామానికి చెందిన రాములు గౌడ్ ప్రమాధావశత్తు విద్యుత్ వైరు తగిలి మృతి చెందాడు.రాములు గౌడ్ సోమవారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని, ఉగాది పండుగకు కావలసిన మామిడి ఆకులు తేవడానికి అందాజ సాయంత్రం 6 గంటలకు తన చేనుకు పక్కనే ఉన్నటువంటి కమ్మరి రవి వ్యవసాయ పొలంలోకి వెళ్ళినాడు.అక్కడ మామిడి చెట్టుకు మామిడి ఆకులు తెంపి తిరిగి వస్తూ వరి పొలం చుట్టూ వేసినటువంటి కంచె దాటుతుండగా, కంచెకు కరెంటు ఉండడంతో ప్రమాదవశాత్తు తన కాలు అట్టి కంచకు తగలడంతో విద్యుత్ షాక్‌తో అక్కడే కిందపడి మృతి చెందాడు.కొద్దిసేపటి తర్వాత మృతుని తమ్ముడు లక్ష్మయ్య గౌడ్ అటు వైపు నుంచి వెళ్తూ ఈ విషయాన్ని తను గమనించి తన కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.మృతుని కుటుంబ సభ్యులు ఘటనస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.తన తండ్రి మరణం విషయంలో ఎవరికి పై ఎటువంటి అనుమానం లేదని మృతుని కుమారుడు శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పెద్దేముల్ ఎస్ ఐ గిరి తెలిపారు.

## దౌల్తాబాద్ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ మంజుల దస్తప్ప



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 09): దౌలతాబాద్ మండల ప్రజలకు ఉగాది సందర్భంగా ఎంపీటీసీ మంజులదస్తప్ప ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ క్రోది నామ సంవత్సరంలో మండల ప్రజలందరికీ శుభాలు చేకూరాలని కొరకు తెలుగు నామాది నూతన సంవత్సరం వర్షాలు భారీగా కురవాలని పైరు పంటలు భాగా పండాలని రైతు కళ్ళల్లో ఆనందం నింపాలని అందరి జీవితాల్లో ఆనందోత్సవాలు నింపాలని అన్నారు.

## యాలాలలో ఘనంగా ఉగాది పంచాంగ వేడుకలు

● పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో పంచాంగ పఠనం



యాలాల్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 09): యాలాల మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం ఉగాది పంచాంగం పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన తెలుగు సంవత్సరం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేరి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలుగు వారికి ఎంతో ఇష్టమైన ఉగాది పండుగ సోమవారం అమావాస్యతో శ్రీ శోభకృత నామసంవత్సరం ముగిసి మంగళవారం క్రోధినామ సంవత్సరం ప్రారంభం,ఈరోజు ప్రజలందరూ కొత్త బట్టలు ధరించి,ఇష్టదైవాన్ని ఆరాధిస్తుంటారు. అంతే కాకుండా ఉగాది రోజు షడ్రుచులు తీపిపులుపు,ఉప్పు,కారం,చేదు,వగరు.. ఆరు రుచులు కలిపిన పచ్చడిని చేసుకుని కుటుంబ సభ్యులు మొత్తం తాగుతుంటారు.యాలాల మండల కేంద్రంలో హనుమాన్ దేవాలయం రోజున పంచాంగ శ్రవణం విని, ఈ సంవత్సరం మొత్తం ఎలా ఉంటుంది.అసలు క్రోధినామ సంవత్సరం అంటే ఏమిటి ఈ సంవత్సరం మొత్తం ఎలా ఉండబోతుందో ఇప్పుడు తెలుసుకుందాం అన్నారు పూజరి మాట్లాడుతూ......క్రోధినామ సంవత్సరం అంటే క్రోధం ఎక్కువగా ఉంటుందంట.ఈ సంవత్సరంలో ప్రజలు అధిక కోపం,ఆవేశంతో రగిలిపోతారని,కుటుంబసభ్యుల మధ్య చాలా వాగ్వాదాలు చోటు చేసుకుంటాయంటున్నారు పండితులు. అలాగే ఈ సంవత్సరం దేశంలో,రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రయాలు కలుగుతాయంట. క్రోధములు కలగడం,దేశాల మధ్య భిన్నాభిప్రయాల వలన యుద్ధ వాతావరణం,కోపావేశాలు కలుగుతాయంట అందువల్ల చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు పండితులు.అనారోగ్య సమస్యలు కూడా అధికం అవుతాయని చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోర్ నాగయ్య. ఉపాధ్యక్షులు గోనెగర శ్రీనివాస్. గ్రామ కమిటీ యూత్ అధ్యక్షులు,అశోక్ నాయి. పరుగేరి శేఖర్ లక్ష్మణ్, గుర్రపుడి నర్సింలు,బాల్ రెడ్డి గడ్డం శ్రీనివాస్,శంకరం లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రవల్లి అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షులుగా పి. రాములు

● ప్రధాన కార్యదర్శి సిలారి గోపాల్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 09): అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలినవ తెలంగాణ వికారాబాద్ కలెక్టరేట్‌మంగళవారం నాడు వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి. రామచందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత నడుం బిగించాలని వారి ఆశయాలు సాధించడం కోసం ఆదర్శంగా నిలిచి అందరిలాగ కాకుండా మనకంటూ ప్రత్యేకత స్థానం సంపాదించుకొని జీవించాలని మహనీయులు చూపిన విలువైన విషయాలను నెమరు వేసుకుంటూ ముందుకెళ్లాలని యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ యువజన సంఘాలు రాజకీయాలకతీతంగా ఉండి గ్రామ అభివృద్ధి కోసం దళితుల ఐక్యత కోసం దరిక వాడల అభివృద్ధి కోసం కృషి చేయాలని అప్పుడే యువజన సంఘాలకు మంచి పేరు వస్తుందని ఆయన అన్నారు. ఏప్రిల్ 14 నాడు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి ఆయన ఆశయాలు ఆయన చేసిన కృషి ప్రజలకు వివరించాలని రాజ్యాంగ పరిరక్షణ కోసం యువత కృషిచేసి రాజ్యాంగ వ్యతిరేక శక్తులను తిప్పికట్టాలని ఆయన పిలుపునిచ్చారు.కమిటీ అధ్యక్షులుగా పులుమద్ది రాములు, ప్రధాన కార్యదర్శి సిలారి గోపాల్, ఉపాధ్యక్షులుగా వై సతీష్, టీ మహేందర్, కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శులు వై రాములు కుమార్ కె అజయ్ ఎస్ రవీందర్, గేమ్స్ కార్యదర్శి శ్రీకాంత్, టి. అశోక్, సోషల్ మీడియా కన్వీనర్ రంగ ని అశోక్, కమిటీ సభ్యులు కే నర్సింలు, టి విజయ్ కుమార్, టి రవీందర్, ఏ రాజు, టి నరేష్, టి తరుణ్, పి కార్తీక్, ఎస్ నరేష్, టి రాజు, పి. కృష్ణ, ఎస్ ప్రవీణ్ కుమార్, బి అనిల్, ఆర్ అరవింద్, పి భరత్, వై దశరథ్, వై అనిల్, పి రాజేందర్, టి యాదయ్య, టి సుధాకర్, టి సురేష్, కమిటీ సలహాదారుల పి. పెంటయ్య, టి. రామ్ చందర్, టీ పవన్ కుమార్, ఎస్. రామేశ్వర్, బి. రవీందర్, టి గోపాల్, పి సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన కార్యదర్శి సిలారి గోపాల్

## ఉగాది సందర్భంగా జనగాంలో పంచాంగ శ్రావణం



జనగాం గ్రామంలో వేదపండితులు చెబుతున్న పంచాంగ శ్రావణాన్ని వింటున్న గ్రామస్థులు.

పెద్దేముల్,మేజర్‌న్యూస్ (ఏఫ్రిల్09):పెద్దేముల్ మండల పరిధిలోని జనగాం గ్రామంలో శ్రీ క్రోది నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని బ్రాహ్మణులచే పంచాంగ శ్రావణం నిర్వహించడం జరిగింది. గ్రామస్థులంతా కలిసి హనుమాన్ దేవాలయానికి డప్పుల ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక పూజాలు నిర్వహించి. ఆ తరువాత గ్రామ నడిబొడ్డున గల పాండురంగస్వామి దేవాలయ ఆవరణలో గ్రామస్థులంతా పంచాంగాన్ని కలిసి భక్తి శ్రేద్దలతో పంచాంగా శ్రవణం చేసినారు. వారి వారి పేర్లపై గల బాలా బాలాలను తెలుసుకొని, రాబోయే కాలంలో ఎలాంటి పంటలు వెయ్యాలో లాంటి బ్రాహ్మణుల సూచనలను మనస్ఫూర్తిగా విన్నారు. ఈ కార్యక్రమంలొ గ్రామ పెద్దలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా జరుపుకున్న ఉగాది పండుగ వేడుకలు

● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09): తాండూరు పట్టణంలో మంగళవారం నాడు ఉగాది పండుగ వేడుకలను ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకున్నారు.క్రోది నామ సంవత్సరం సందర్భంగా వివిధ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడిపోయాయి.భవిష్యత్తు గురించి పురోహితుల చేత జ్యోతిష్యం గురించి అడిగి తెలుసుకున్నారు.పట్టణంలోని శ్రీ సద్గురు పోట్లి మహరాజ్ దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు పార్టీ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నేతలు రవి గౌడ్, ప్రభాకర్ గౌడ్, నర్సింహులు, బంటు వేణుగోపాల్, వెంకన్న గౌడ్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని శాలువలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా ఉగాది సంబరాలు

**-ఆయా గ్రామాల్లో పంచాంగ శ్రవణం వినిపించిన పండితులు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 9) ః ఉగాది పండుగను పురస్కరించుకుని మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో పండితులు వామానాచార్యులు, మల్కాపూర్‌లో శ్రీపాద్ పంతులు, కేసారం, దామరిగిద్ద శ్రీనివాస్ పంతులు, రావులపల్లి ఫణింద్ర తదితర గ్రామాల్లో పండింతులు పంచాంగం వినిపించారు. పంచాంగాన్ని వినేందుకు దేవాలయానికి భక్తులు చేరుకుని పూజారులు చెప్పిన పంచాంగాన్ని తిలకించారు. శ్రీస్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అన్ని శుభాలే జరుగుతాయని, పంటలు బాగా పండుతాయని, రైతులకు ఎంతో సంతోషాన్ని అందిస్తుందని పెద్దలకు వివరించారు. సకాలంలో వర్షాలు కురుస్తాయని, స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంత మంచి జరుగుతుందన్నారు. పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు ఈ ఏడాది అన్ని విజయాలే వరించాలని స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. మన తెలుగు జాతి సాంస్కృతి సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు కంకణబద్దులు కావాలని పూజారులు తెలిపారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మాజీసర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మాజీ సర్పంచులు వెంకటేశంగుప్తా, కేసారం శ్రీనివాస్, కాసుల రమేష్‌గౌడ్, శేరిశివారెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని పచ్చడి పంపిణీ కార్యక్రమం నిర్వహించిన మంచిరేవుల భక్త సమాజం సభ్యులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09) :ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని మంచిరేవుల భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరేశం, ప్రేమ్, మహేందర్, శేఖర్, అరవింద్, ప్రశాంత్, మహేష్, శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న దుడ్డు ప్రణయ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09) : నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా తరపున ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థులకు అండగా నిలిచామని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షులు దుడ్డు ప్రణయ్ అన్నారు. మంగళవారం ఎన్‌ఎస్‌యూఐ 54 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి. అనంతరం గాంధీభవన్‌లో ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్, జగ్గారెడ్డి, ఎన్‌ఎస్‌యూఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎన్‌ఎస్‌యూఐ ముఖ్య నాయకులు మహేష్, జగదీష్, మణికొంత, విశేష్, పొన్న సాయితేజ, అనిల్, అభిషేక్, అజయ్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డికి ఉగాది శుభాకాంక్షలు... తెలిపిన నాయకులు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 09): మహేశ్వరం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డికి తెలుగు సంవత్సర క్రోధ నామ సంవత్సర శుభాకాంక్షలు నాయకులు తెలియజేశారు.మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ సర్పంచ్ పాండు గౌడ్, చారి, మీర్పేట్ మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ రవి నాయక్, అంజయ్య ఃజిజీటటలిజీతీ మండలం గుమ్మడవెల్లి ఎంపీటీసీ బాబురావు, మహేందర్, గణేష్ నాయక్, యాదిరెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## అల్లా కృపతో ఇఫ్తార్ విందులు : సయ్యద్ యూసుఫ్ పటేల్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్09):అల్లా కృప దయతోనే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ రిప్రజెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధి షాహిన్ నగర్,ఆల్ ఇన్ కాలనీ అమీనా ఫంక్షన్ హాల్ లో మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు సయ్యద్ యూసుఫ్ పటేల్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.అల్లా కృపతోనే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఇఫ్తార్ విందులతో హిందూ,ముస్లింల ఐక్యతకు నిదర్శనంగా ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇగ్బాల్ బిన్ ఖలీఫా,మహమ్మద్ గౌస్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సోదర భావంతో ఇఫ్తార్ విందులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్09):పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు మామిడిపల్లి ముస్లిం సోదరులు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మామిడిపల్లి గ్రామం, మహమ్మదీయ మస్జిద్ ప్రాంగణంలో మంగళవారం పేరమోని నరేష్ యాదవ్,ఎడ్ల వాసుదేవా రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఆత్మీయ ఇఫ్తార్ విందును అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నెల రోజులు కఠిన ఉపవాస దీక్షలు ఉండి అల్లాను ప్రార్థించడం గొప్ప విషయం అని అన్నారు.అల్లా కృపతో ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని కోరుకున్నారు.ఈ ఇఫ్తార్ విందులో ఎండి నయీమ్,ఈరంకి వేణు గౌడ్, గణేష్ గౌడ్, అలీ టూర్కీ, సయ్యద్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు

**కౌన్సిలర్ బుడమల యాదగిరి**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్09):మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని అన్నారు జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు కౌన్సిలర్ బుడుమల యాదగిరి. జల్ పల్లి మున్సిపాలిటీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు బుడమల యాదగిరి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని అన్నారు.గ్రామంలో హిందూ, ముస్లింలు ఐక్యతగా ఉంటామన్న నిదర్శనమే ఈ ఇఫ్తార్ విందులు అని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామంలోని ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణంను గోపాల కృష్ణ పంతులుతో ఖానాపూర్ గ్రామం గణేష్ మండపంలో నిర్వహిస్తున్న దృశ్యం



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09) :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తున్న తెలంగాణ రాష్ట్ర వీవర్ సెల్ ప్రధాన కార్యదర్శి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ బీసీసెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్

# ఆర్‌వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు

## ● ఆర్‌వి ఫౌండేషన్ సేవలు భేష్ ● కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వజ్రేష్ యాదవ్.

**మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 9:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ...

ఆర్ వి ఫౌండేషన్ స్థాపించి తుంగతుర్తి రవి పేదలకు ఉచిత వైద్య శిబిరాలు. రక్తదాన శిబిరాలతో పాటు ప్రతి సంవత్సరం మండువేసవిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన కూడళ్ల వద్ద అనేక ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి వేలాదిమంది ప్రజల దాహార్తిని తీర్చుతున్నాడని తుంగతుర్తి రవిని అభినందించారు. అనంతరం తుంగతుర్తి రవి మాట్లాడుతూ తన వంతుగా సామాజిక బాధ్యతగా గత కొన్ని సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రద్దీ ఎక్కువగా ఉండే మేడిపల్లి పోలీస్ స్టేషన్. హనుమాన్ మందిరం విష్ణుపురి కాలనీ. కార్య సిద్ధి వినాయక ఆలయం మేడిపల్లి, పీర్జాదిగూడ కమాన్ మొత్తం నాలుగు ప్రదేశాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనదారులు, ప్రజలు ఉద్యోగులు. చలివేంద్రాలను వి నియోగించుకోవాలని ఈ వేసవిలో ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తుంగతుర్తి రవి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు

## ● ఫిర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వరరావు




ప్రజల దాహార్తి కోసం చలివేంద్రం ఏర్పాటు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09)ః వేసవిలో ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాన్ని ప్రారంభించినట్లుగా కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు. వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా, నగర ప్రజల సౌకర్యార్థం ,ప్రయాణికుల కోసం, ప్రధాన కూడళ్ళు, బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలు,ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రతి డివిజన్లో మూగజీవాలు తాగేందుకు సైతం ప్రత్యేకంగా పార్కులు, నర్సరీలు, కాలానీలలో నీటి తొట్టెలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీటి తొట్టెలో ఎల్లప్పుడూ నీరు నిల్వ ఉండేలా మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షించడం ద్వారా వేసవిలో మూగజీవాల దాహర్దిని తీర్చడానికి అవకాశం లభిస్తుందని కమిషనర్ తెలిపారు.



మూగ జీవులకు నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్న దృశ్యం.

## నీటి సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ నంబర్ – కమిషనర్ వేమన్ రెడ్డి




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 09) : మున్సిపాలిటీలో నీటి సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 9154812 774ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపాలిటీ కమిషనర్ పి.వేమన్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ వేసవి ఎండలు మండిపోతున్నం దున నల్లాలు ఓపెన్ చేసి వదిలిపెట్టకుండా నల్లాలను కట్టివేయాలని, నీటి వృధాను అరికట్టి తమకు సహకరించాలని తెలిపారు. హెల్ప్ లైన్ నంబర్ సోమవారం నుండి అందుబాటులోకి తీసుకరావడం జరిగిందని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 54వ ఎన్‌ఎస్‌యుఐ ఆవిర్భావ వేడుకలు



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09)ః మండల కేంద్రంలో ఘనంగా 54వ ఎన్ ఎస్ యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎన్ఎస్ యుఐమండల అధ్యక్షుడు అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.రా బోయే పార్లమెంటు ఎన్నికల్లో ఎన్ఎస్ యుఐ నాయకులను అందరం కలిసి పార్లమెంట్ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు అశోక్ ముదిరాజ్ రాఘవేందర్ గౌడ్ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అజాగ్రత్తతో బైకు నడపడంతో ఓ వ్యక్తి మృతి

## ● రోడ్డు దాటుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలు ● భార్య ఫిర్యాదుతో కేసు నమోదు ● ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి



తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09):కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని గౌతపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామం గోపన్ పల్లి సమీపంలో అజాగ్రత్తతో ( అతివేగంగా ) బైకు నడపడంతో బైకుపై వెనుక ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .... పల్సర్ బైక్ పై తాండూరు నుండి ఓగీపూర్ స్వగ్రామానికి వెళుతున్న మ్యాథరి నరేందర్, మరో వ్యక్తి, నాగారం శీను బైకుపై స్పీడుగా వెళ్తుంటే రోడ్డు దాటుతున్న జావిద్ కు పల్సర్ బైక్ ఢీకొట్టడంతో జావిద్ కు తీవ్ర గాయాలు అయ్యాయి .బైక్ పై వెనకాల కూర్చున్న ( మృతుడు ) కింద పడి నాగారం శ్రీను అక్కడికక్కడే మృతి చెందారు.జావిద్‌కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తాండూర్ 108లో పంపించడం జరిగిందని పేర్కొన్నారు.జావీద్ భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# కాంగ్రెస్ నాయకులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బొక్క ప్రభాకర్ రెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 09):ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొక్క ప్రభాకర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రతాప్ సింగారంలో మేడ్చల్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డిని, మేడిపల్లిలో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ప్రభాకర్ రెడ్డి వెంట ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,ఎన్ఎఫ్ సి నగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, ఘట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిళ్ళ ముత్యాలు యాదవ్ తదితరులు ఉన్నారు.



# మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో పంచాంగ శ్రవణం



పంచాంగ శ్రవణంలో పాల్గొన్న మేయర్ వెంకట్ రెడ్డి డిప్యూటీ మేయర్, శివకుమార్ గౌడ్ ,చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ ఏప్రిల్ 9:
తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పండగ పర్వదినాన్ని పురస్కరించుకోని మంగళవారం మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో పంచాంగ కర్త ముదిగొండ నాగరాజు శర్మ పంచాంగ స్రవనాన్ని చేశారు.శ్రీ క్రోధి నామ నూతన సంవత్సరాదిని పురస్కరించుకొని జరగబోయే శుభఫలితాలు, రాషుల పై తదితర విషయాలపై ఆయన క్లుప్తంగా వివరిం చారు. ఈ కార్యక్రమంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఎంపల్ల అనంతరెడ్డి, మధు. ఆలయ చైర్మన్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి. మాజీ చైర్మన్ పాశం బుచ్చియా దవ్, పాలక సభ్యులు, ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు వినోద్ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం పురపాలక సంఘం పరిధిలో క్రోది నామ ఉగాది నూతన తెలుగు సంవత్సరం పురస్కరించుకుని నాగారం ఓల్డ్ విలేజ్ పరిహరాంజనేయ స్వామి దేవస్థానంలో పంచాంగ శ్రవణం కార్యక్రమం వైభవంగా జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రా రెడ్డి, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మశ్రీ రామకుమార్ శర్మ సన్మానించి నూతన సంవత్సరంలో ప్రజలకు అందరూ సుభిక్షంగా ఉండాలని సుఖసంతోషాలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలు కలగాలని వారు ఆకాంక్షించారు.. కీసర, మేజర్ న్యూస్:

# ఒక్క నెల మూడు పవిత్ర పండుగలు

● దేవుడు శాసించిండు మూడు మతాల వారిని ఆచరిస్తున్నాం : గడ్డ వెంకట్ రెడ్డి ● మతసామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందు ● సమాజంలో ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలి ● మార్చి ఏప్రిల్ నెలలకు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది : గడ్డం వెంకట్ రెడ్డి



మొయినాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉన్నప్పుడే సమాజం పట్ల దేశం పట్ల బాధ్యత కలిగి జీవిస్తారని అందుకు ప్రపంచంలో భిన్న సంస్కృతులు కలిగిన భిన్న మతాలు కలిగిన భిన్నత్వంలో ఏకత్వం ఉన్న దేశంగా ప్రపంచంలోనే భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు ఉందని అందుకు నిదర్శనంగా మత సమరసానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందు అని సురంగల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి అన్నారు సోమవారం రాత్ర మండలంలోని సురంగల్ గ్రామంలో మసీదులో ఏర్పాటుచేసిన ముస్లిం సోదరులకు ఇత్తర్ విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గడ్డం వెంకటరెడ్డి మాట్లాడుతూ సోదర భావానికి ఇఫ్తార్ విందులు ప్రత్యేకంగా నిలుస్తాయని అన్నారు ముస్లింలు రంజాన్ మాసాన్ని ఎంతో పవిత్ర దినంగా పాటిస్తారని తెలిపారు ముఖ్యంగా మార్చి ఏప్రిల్ నెలలకు క్యాలెండర్ లోని ప్రత్యేక గుర్తింపు ఉందని ఈ సంవత్సరం మార్చి నెలలో హిందువులకు పవిత్రమైన పండుగ శివరాత్రి క్రైస్తవులకు పవిత్రమైన పండగ గుడ్ ఫ్రైడే ఈస్టర్ ముస్లింలకు పవిత్ర మాసమైన రంజాన్ వంటి ముఖ్య పండుగలు ఈ మాసంలోనే రావడం చెప్పుకోదగ్గ విషయమని ఆయన అన్నారు ఏప్రిల్ నెలలో సమాజంలో ప్రతి పౌరుడు ఏ విధంగా దేశ పట్ల బాధ్యత కలిగి నడుచుకోవాలో మనకు దారి చూపిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయులు పుట్టిన మాసం అన్నారు ప్రతి ఒక్కరూ సమాజంలో కుల మతాలకు అతీతంగా నడుచుకున్నప్పుడే శాంతి భద్రత లో మార్పు వస్తుందని అన్నారు సర్వ మతాలకు వేదిక మన దేశం ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా భారతదేశంలో అన్ని మతాలవారు కలిసి అన్ని పండగల్లో పాలు పంచుకొని సంతోషంగా దొర బావ నీ కలిగి ఉంటారని పేర్కొన్నారు ముస్లింల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగరి నర్సింహారెడ్డి నిద్దుల కృష్ణారెడ్డి, ఎండి హజం ఎండి అమీర్, మాజీ వార్డు సభ్యులు ఎండి షఫీ, ఎండి ఇక్బాల్, ఎండి లతీఫ్, ఎండి అతిక్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా తెలుగు నూతన సంవత్సరాది వేడుకలు



నర్సప్పగూడ హనుమాన్ ఆలయంలో పంచాంగ శ్రవణ కార్యక్రమం

నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): నందిగామ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో మంగళవారం ప్రజలు తెలుగు నూతన సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కుటుంబీకులతో కలిసి ఉదయం ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇండ్లకు చేరుకొని షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని, పిండివంటలను స్థానికులతో పంచుకున్నారు. ఉగాది పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలోని హనుమాన్ ఆలయ ప్రాంగణంలో వేదపండితులు వీరేశం ఆధ్వర్యంలో పంచాంగశ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ లు కావలి కృష్ణ, గోవింద్ అశోక్, మాజీ ఎంపిటిసి సుధాకర్, నాయకులు సుదర్శన్, కుమార్, నీరటి చందన్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 09): మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసి డ్రైవర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అందుగుల గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు మంగళవారం ఉదయం 4గంటల సమయంలో అందుగుల జడ్‌పిహెచ్‌ఎస్ ఎదుట అనుమానస్పదంగా వెళ్తున్న టి ఎస్ 09 జెఎల్ 1497 నంబర్ గల ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయడంతో ట్రాలి నిండా ఇసుక ఉన్నట్లు, ఇసుకకు సంబంధించిన అనుమతుల గురించి అదే గ్రామానికి చెందిన డ్రైవర్ కొప్పుల చెన్నయ్యను విచారించగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించి సీజ్ చేయడం జరిగిందని, ట్రాక్టర్ డ్రైవర్ కొప్పుల చెన్నయ్యపై క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే పోలీసుశాఖ ఆధ్వర్యంలో కఠినచర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది పిలుపు



మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09):

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర నిర్వర్తించాలని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కోరారు. పీర్జాదిగూడ 3వ డివిజన్ నాయకుడు బైటింటి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమక్షంలో మంగళవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పీర్జాదిగూడలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి మల్కాజిగిరి పార్లమెంట్ ను హస్తగతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. మల్కాజిగిరిలో పార్లమెంట్ నియోజకవర్గంలో పట్నం సునిత గెలిస్తే మన ప్రాంతం మరింత అభివృద్ధి చెందేందుకు కేంద్రం నుంచి మరిన్ని నిధులు తెస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యేను కలిసిన వారిలో డివిజన్ కి చెందిన పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి,పద్మారెడ్డి, ప్రతాప్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, త్యాడం భాస్కర్, మహేందర్ రెడ్డి,చంద్రమోహన్,శ్రీనాథ్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, శేకర్ తదితరులు పాల్గొన్నారు.



శాలువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కోహిర్ శంకర్‌రెడ్డి చేరిక చెల్లదు



కోహిర్ శంకర్ రెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న సీఎం రేవంత్ రెడ్డి

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్09): మండల కాంగ్రెస్ కమిటీకి గాని, నియోజకవర్గ ఎమ్మెల్యేకు తెలియకుండా కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టించే విధంగా కోహిర్ శంకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిన చేరికను తీవ్రంగా ఖండిస్తూ ఈ చేరిక చెల్లదని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు సోషల్ మీడియా ద్వారా తేల్చి చెప్పారు. మర్పల్లి మండలం పంచలింగల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు కోహిర్ శంకర్ రెడ్డి కొద్దిరోజుల క్రితం సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఎంపీ. జి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం మరియు రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక కార్యక్రమంలో వారి గుంపులో కలిసి సీఎం చేత కండువా కప్పుకున్నాడని కాని ఈ చేరిక చెల్లదని తెలిపారు. ఇలాంటి పనులకు ఎవరైనా ఉపక్రమిస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. కోహిర్.శంకర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఈ అసంబద్ద చేరికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ విషయంపైన జిల్లా కాంగ్రెస్ కమిటీ మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# భర్త వేధింపులు తట్టుకోలేక భార్య ఆత్మహత్య

● ఆత్మహత్య దృశ్యాన్ని విడియోకాల్ చేసి చూపించిన

● భర్త చెల్లిని రక్షించాలని ప్రాదేయపడిన వినని భర్త

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 09) : ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులు భరించలేక ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడగా ఆత్మహత్య దృశ్యాన్ని భార్య బంధువులకు చూపించి పారారు ఆయిన ఘటన పోచారం ఐటిసీ పోలీసు స్టేషన్ పరిధి సాదత్ అలీ గూడలో జరిగింది. పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ తెలిపిన ప్రకారం...పోలీసు స్టేషన్ పరిధి సాదత్ అలీగూడలో నివాసం ఉంటున్న చింతా లక్ష్మణ్ ముదిరాజ్, భారతి(30) దంపతులు కులాలు వేరైనా 4 సంవత్సరాల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. నాలుగు సంవత్సరాలు అన్యోన్యంగా జీవిస్తున్నారు. ఇటివల కొర్రెములలో చికెన్ దుకాణం పెట్టారు. అప్పటి నుండి తాగుడుకు బానిసై గొడవలు జరుగుతున్నాయి. నిత్యం మందు తాగి వచ్చి భార్యను కొడుతు వేధింపులకు పాల్పడున్నాడు. విషయం తెలుసుకున్న భారతి సోదరుడు మహేష్ ఈ నెల 8న వారి ఇంటికి వచ్చి కౌన్సిలింగ్ చేసి వెళ్లిపోయాడు పోయిన వెంటనే మళ్లి చితకబాదాడు. మంగళవారం ఉదయం మద్యం తాగి ఇంటికి వచ్చిన లక్ష్మణ్ భార్యను మళ్లి కొట్టడంతో గది లోకి వెళ్లి



ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన భార్య ఫ్యాన్ కు ఉరివేసుకున్న దృశ్యాన్ని మృతురాలి సోదరుడు మహేష్‌కు విడియో కాల్ చేసి చూపించారు. తన చెల్లిని కాపాడాలని ఎంత ప్రాదేయపడిన వినకుండా ఫోన్ స్విచ్చాఫ్ చేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. దీంతో పోచారం పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లే లోపే మృతి చెందింది. తన సోదరి మృతికి ఆమే భర్త చింతా లక్ష్మణ్ వేధింపులే కారణమని ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కు తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.